క్లుప్తంగా

ఘనంగా ఆలయ ప్రతిష్ట



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న రుత్వికులు

సారవకోట: మండలంలోని కిడిమి గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన రొక్కం ఫల్గుణరావు తనకున్న రెండు ఎకరాల భూమిని విక్రయించి రూ.40 లక్షలతో ఆలయాన్ని నిర్మించారు. స్థానికుల సహకారంతో ఆలయ ప్రతిష్ట మహోత్సవం చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో శివ పార్వతుల కల్యాణాన్ని రుత్వికులు సుసరాపు చంద్రశేఖర శర్మ చేయించారు. ఆలయ ప్రాంగణంలో అన్న సంతర్పణ చేపట్టారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బొడ్డేపల్లి నిరంజన్

ఆమదాలవలస రూరల్: సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజల వద్దకే పాలన అందుతుందన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గృహసారథులు, కన్వీనర్లను నియమించారని తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసేందుకు వైఎస్సార్‌సీపీ సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. సచివాలయాల మండల కన్వీనర్‌గా నియమించినందుకు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ఆధ్యాత్మిక సత్సంగంలో పాల్గొన్న వక్తలు

సారవకోట: మండలంలోని కిన్నెరవాడ పోతులూరీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కొరపాక సిద్ధయ్య స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగం ఆదివారం నిర్వహించారు. ప్రత్యేక, విశేష, గో పూజ నిర్వహించారు. దీంట్లో బాడాన అప్పారావు, పిరముఖ్ల రాంబాబు, రామదాసు, కూన తవుడు తదితరులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. మెండ సన్యాసిరావు, జాడ మోహనరావు పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన బాడాన కృష్ణ, బైరి అప్పారావు, తర్ర చిన్నారావుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



గాయపడిన ప్రసాద్

నరసన్నపేట: మండలంలోని ఉర్లాం గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం రూరల్ మండలం బైరికి చెందిన వల్లూరు ప్రసాద్ గాయపడ్డారు. శ్రీముఖలింగం వైపు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆటో ఢీకొంది. గాయపడిన ప్రసాద్‌ను 108 సిబ్బంది శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఎన్‌డీ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

పాతపట్నం: మండలంలోని బడ్డుమర్రి పంచాయతీ పరిధిలోని మలియాపేట గిరిజన గ్రామంలో నీలమణిదుర్గ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులను ఆదివారం పంపిణీ చేశారు. 17 గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, లుంగీలు, టవల్స్, సబ్బులు, కొబ్బరి నూనె, బిస్కెట్లను అందజేశారు. పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కొండాల చక్రపతి, పోత్రకండి సిమ్మన్న, రాజేష్, మాకివలస ధర్మారావు, సందపు సుదర్శన్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

అడుగంటిన 'ధార'



వేసవి ప్రారంభానికి ముందే వంశధార నదిలో నీరు పూర్తిగా అడుగంటిపోయింది. దీంతో పశువులకు, ఇతర అవసరాలకు నీరు లభ్యం కాని పరిస్థితి నెలకొందని సరుబుజ్జిలి మండలంలోని నదీతీర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో మరింత ఇబ్బంది ఉంటుందన్నారు.
–సరుబుజ్జిలి

ఆదమరిస్తే అంతే..



అలికాం-బత్తిలి ఆర్‌అండ్‌బీ రహదారిలో పలుచోట్ల ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో రాకపోకలు చేసే సమయంలో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళుతున్నారు. సవఆపురం, బప్పడా, కొత్తకోట జంక్షన్ల వద్ద గల వంతెలు ఏ క్షణంలో కూలిపోతాయో తెలియని పరిస్థితిలో ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు.
–సరుబుజ్జిలి

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి మంచి జరిగిందని, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. గృహసారథులు, వలంటీర్లతో పొందూరులోని జేవీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొని దిశానిర్దేశం చేశారు. గృహ సారథులు, వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వాని సారథులన్నారు. గృహసారథులు వైఎస్సార్ కుటుంబ సభ్యులని అన్నారు. వారికి ఏ కష్టమొచ్చినా ఇన్సురెన్స్ వర్తించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజాప్రతినిధులందరూ ప్రజల్లో ఉంటూ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురామరాజు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజలకు సేవచేయాలన్న ధ్యాసకన్నా, అడ్డదారిలో అధికారంలోకి రావాలన్న ఆలోచనే ఎక్కువన్నారు. నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు సీఎం జగన్ అందజేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ మాట్లాడుతూ గృహసారథులే జగనన్నను మళ్లీ సీఎంను చేసే విజయసారథులని అన్నారు. మన ప్రభుత్వం 98 శాతం హామీలను నెరవేర్చిందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, సర్పంచ్ రేగిడి లక్ష్మి, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, నాయకులు బాడాన కృష్ణ, గుడ్ల మోహన్, వడగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-3 (ఇరిపాడు) పునరావాస కాలనీలో బిల్లకొంతి సురేష్, కల్పన దంపతులు నిర్మించిన రాజా రాఘవ రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు ఆలయం వద్ద చినజీయర్ స్వామి శిష్య బృందం సభ్యుడు చామర్తి రఘురామ అచార్యులు ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు.

సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి సీతారాముల కల్యాణం చిత్రపటాన్ని అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ కె.శ్రీనివాసరావు, పి.శేగిరి, ఎస్.తమ్మినాయుడు, జి.వరప్రసాదరావు నాయుడు, ఎల్.తిరుపతిరావు, కె.త్రినాథరావు, ఎం.చక్రపాణి, సి.హెచ్.సత్యం, పి.గోవిందరావు, పి.లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే విజయం సాధ్యం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్వామినాథన్, డైరెక్టర్లు

జలుమూరు: ఇష్టంతో చదివితే విజయం సాధ్యమని చల్లవానిపేటలోని వంశధార డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ ఎస్.మధుబాబు, సంప్రదాయ కూచిపూడి కళాశాల డైరెక్టర్ స్వాతి స్వామినాథన్ అన్నారు. ఆదివారం డిగ్రీ కాలేజీ ఆవరణలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పంగ మోహిని (కోటబొమ్మాళి), గుంట ముక్కల రాధిక (విజ్ఞాన దుర్గ), బి.సౌజన్యలకు అందించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, కష్టపడి ప్రణాళిక ప్రకారం చదవడం వల్ల లక్ష్యాలు సాధించగలరన్నారు. స్వాతి స్వామినాథన్‌కు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసుబాబు, కన్వీనర్ చిన్నారావు, అధ్యాపకులు కృష్ణవేణి, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సారాతో ఇద్దరి అరెస్ట్



పట్టుకున్న నాటుసారాను ప్రదర్శిస్తున్న సీఐ సునీల్ కుమార్

ఎల్.ఎన్.పేట: మండలంలోని బొర్రంపేట గ్రామానికి చెందిన మందరాడ లక్ష్మణరావు, మామిడి తవుడు నాటు సారా విక్రయిస్తుండగా పట్టుకున్నామని ఆమదాలవలస స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ కె.సునీల్ కుమార్ ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు సారా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు మాటు వేసి దాడి చేశామన్నారు వీరిద్దరు సుమారు అయిదు లీటర్ల సారాతో పట్టుబడ్డారన్నారు. సారాను 250 ఎం.ఎల్ సీసాల్లో (ఖాళీ కూల్ డ్రింక్, సోడా బాటిళ్లలో) నింపి వీధుల్లో తిరుగుతూ విక్రయిస్తున్నారన్నారు. శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో దాడి చేశారని, ఆయన ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామన్నారు. బొర్రంపేట గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది రమణమూర్తి, సత్యనారాయణ, ఖలిగ్ పాల్గొన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుధాకర్

సారవకోట: మండలంలోని గొర్రిబంద పంచాయతీ కోనవానిపేట గ్రామానికి చెందిన బలికాన రాంబాయి అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఫిబ్రవరి పింఛన్ అందించేందుకు బంధువుల ద్వారా సమాచారం తెలుసుకున్న వలంటీర్ ముంజు సుధాకర్ విశాఖ వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందించారు.

రిమ్స్‌కు వెళ్లి..



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సోనియా

సరుబుజ్జిలి: షళంత్రి సచివాలయం పరిధిలోని మర్రిపాడు కాలనీకి చెందిన గొల్లపల్లి సావిత్రమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. గ్రామ వలంటీర్ కుప్పిలి సోనియా ఆదివారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

10న ఆలయ ప్రతిష్ట

పాతపట్నం: మండలంలోని బోరుభద్ర గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ సవిరిగాన శ్రీదేవి ఆదివారం తెలిపారు. మూడురోజులపాటు మండపారాధనలు, అగ్నిప్రతిష్ట, ద్వార పూజ, నిత్య పూజలతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

సరుబుజ్జిలి: మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఈ నెల 11లోగా దరఖాస్తులు తమ కార్యాలయానికి పంపాలని ఆమదాలవలస ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి బాలామణి ఆదివారం ప్రకటనలో వెల్లడించారు. సరుబుజ్జిలి కేంద్రానికి హెల్పర్ (బీసీ–ఈ), తురకపేట కేంద్రానికి కార్యకర్త (ఓసీ) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు సంబంధిత గ్రామానికి చెందినవారై ఉండాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అంతరాబలో వృద్ధులతో మాట్లాతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పాతపట్నం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని ప్రజలకు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వివరించారు. పాతపట్నంలోని గ్రామ సచివాలయ-2 పరిధిలోని అంతరాబ గ్రామం, నర్సింహనగర్‌లో ఆదివారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరిస్తూ సీఎం జగన్ రాసిన లేఖను అందజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనకు అండగా ఉండాలని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పథకాల లబ్ధి పొందడంలో కొందరు ఎదుర్కొంటున్న సాంకేతికపరమైన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీలు, డ్రైనేజీలు, సీసీ రోడ్డులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు పలువురు విన్నవించారు. ఈ సమస్యలను పరిష్కారిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, తాతయ్య, వైస్‌ఎంపీపీ ఎస్.ప్రదీప్, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఎంఈఓ మణి కుమార్, ఏపీఓ సురేష్, ఈటీపీఆర్డీ ప్రసాద్ పండా, ఏఓ అప్పలనాయుడు, ఏపీఎం మణిరత్నం, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటరమణ, పార్టీ నాయకులు గోకవలస రాము, చీకటి పద్మరాజు, పనుకు మోహన్, కర్రి లక్ష్మీనారాయణ, ఎనుగుతల సూర్యం, పెద్దింటి సుందరావు, నాగేష్, శ్రీధర్, కృష్ణారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చక్రతీర్థ స్నానాలు



ఉత్సవ మూర్తులను తీసుకువస్తున్న అర్చకులు

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర స్వామి మంగళ స్నానాలు (చక్రతీర్థ) ఆదివారం కన్నుల పండుగగా స్థానిక అచ్చెన్నాయుడు కోనేరులో నిర్వహించారు. బుధవారం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించాటి అనంతరం అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు శోభయాత్ర చేపట్టారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను కోనేరులో అర్చకులు చక్రతీర్థ స్నానాలు చేయించారు.



చక్రతీర్థ స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

పొట్టదశలో వరి పంట



జొన్నవలసలో సాగు చేస్తున్న వరి పంట

ఆమదాలవలస రూరల్: రబీ సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంట పొట్టదశలో ఉన్నందున రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంట కాలువల ద్వారా సాగునీరు పుష్కలంగా పంటపొలాలకు అందడంతో పటు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు సులభంగా రైతులకు సరఫరా కావడంతో రబీ సాగుపై రైతులు మక్కువ చూపారు. రబీ సాగులో భాగంగా రామచంద్రాపురం, సైలాడ, జొన్నవలస, చెవ్వాకులపేట, మునగవలస, సంతకొత్తవలస, తోటాడ, అక్కివరం, జీకేవలస, ఎన్‌టీవాడ గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. సాగు నీరు సమయానికి అందడంతో ప్రస్తుతం పంట పొట్టదశలో ఉంది.

సంక్షిప్తంగా..

78 మందికి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న రాజేశ్వరి

బూర్జ: ఉప్పినివలస గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని భగవాన్ సత్యసాయి సమితి ఉప్పినివలస, ఆమదాలవలస జోనల్ కోఆర్డినేటర్ ఎం.రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర ఫౌండేషన్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో శిబిరం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం అవ్వాతాతలకు వరమని రవీంద్రబాబు అన్నారు. ఆప్తాలమిక్ అధికారి ఎం.రాజేశ్వరి పాల్గొని 78 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 23 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కో ఆర్డినేటర్లు టి.రామారావు, కె.సోమేశ్వరరావు, కన్వీనర్లు ఎ.సింహాచలం, ఎస్.రవి, ఎ.వీర్రాజు, సేవా సంఘం అధ్యక్షుడు కె.రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత అలవాటు చేసుకోవాలి

ఎల్.ఎన్.పేట: చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత భావాలను అలవాటు చేసుకోవాలని భగవాన్ సత్యసాయి బాల వికాస్ గురువు లావేటి శైలజ అన్నారు. ఎల్.ఎన్.పేట మండలం శ్యామలాపురం గ్రామంలో ఉన్న భగవాన్ సత్యసాయి మందిరంలో ఆదివారం సత్యసాయి విద్యా విభాగం బాల వికాస్ విద్యార్థులతో బియ్యంతో తండూలార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓం కారం, గాయత్రి మంత్రం పఠనం, సాయి గాయత్రి 108 సార్లు జపించారు. కన్వీనర్ ఎ.నారాయణరావు గాయత్రి మంత్రం విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

అల్లెన ఎంపీటీసీ కన్నుమూత



శ్రీరామ వరప్రసాదమ్మ (ఫైల్)

బూర్జ: అల్లెన గ్రామానికి చెందిన ఎంపీటీసీ వావిల పల్లి శ్రీరామ వరప్రసాదమ్మ (62) శ్రీకాకుళంలో గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. ఆమె 1988 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. 2001, 2021 ఎన్నికల్లో కూడా ఎంపీటీసీగా విజయం సాధించారు. ఆమె మృతికి తహసీల్దార్ ఎస్.రమణారావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, మండల సచివాలయ కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు సంతాపం వ్యక్తం చేశారు.

నేడు సచివాలయం కన్వీనర్లకు శిక్షణ

పొందూరు: స్థానిక జేవీఆర్ కల్యాణ మండపంలో సోమవారం సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నామని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమానికి కింతలి, కనిమెట్ట, అచ్చిపోలవలస, సింగూరు, మొదలవలస, బొడ్డేపల్లి, తోలాపి, దళ్లవలస, పిల్లలవలస, గారపేట, లోలుగు, బాణాం, దళ్లిపేట, బురిడి కంచరాం, నందివాడ పంచాయతీల సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు ఉదయం 9గంటలకే హాజరుకావాలని కోరారు. మండలంలోని నాయకులు పాల్గొనాలన్నారు.

రెస్టారెంట్‌పై దాడి!

ఆమదాలవలస: పట్టణంలోని రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద గల ఏ1-రెస్టారెంట్‌పై ఆదివారం తెల్లవారి జామున ఆ భవనం యజమానులు దాడిచేశారని రెస్టారెంట్ నడుపుతున్న వ్యక్తి బోటు కుమార్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. అద్దె చెల్లించలేదని భవనం యజమాని పొట్నూరు ఆనందరావు, ఆయన అన్నదమ్ములు నాగేశ్వరరావు, శంకరరావు, రమేష్ దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హోటల్లో ఉన్న సామగ్రి, ఫ్రిజ్ తదితర వస్తువులు నాశనం చేశారని, ఫోన్‌లో వీడియో తీస్తుండగా లాక్కుని పగలగొట్టారని, తనను కూడా కొట్టారన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వై.కృష్ణ అన్నారు. కేసు నమోదు చేయాల్సి ఉందన్నారు.

మీనామృతంతో జీడి పంటకు మేలు

కొత్తూరు: జీడిమామిడి పంటకు మీనామృతం (చేపద్రావణం) పిచికారీ చేయడం వల్ల పంటకు ఆశించిన టీ దోమ నాశనం అవుతుందని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ ఆదివారం తెలిపారు. మహసింగిగూడలో జీడిమామిడి పంటకు ఆశించిన టీ దోమలను గుర్తించారు. దోమలు వల్ల పూత, పిందె రాలిపోవడంతోపాటు చిగుల్లు రాలిపోతాయన్నారు. మీనామృతం తయారుచేయడం, వినియోగించే విధానాలను వివరించారు. రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.